
www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 17 అక్టోబర్ 2023

5

తిరుపతి




బ్రహ్మోత్సవాల్లో ఆకట్టుకుంటున్న కళారూపాలు

ప్రజాశక్తి - తిరుమల




శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో కళారూపాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. రెండో రోజైన సోమవారం ఉదయం శ్రీమలయప్ప స్వామివారు శంఖుచక్రాలతో ఐదు తలల చిన్న శేషవాహనంపై, రాత్రి హంసవాహనంపై దర్శన మిచ్చారు. ఈ వాహన సేవలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ఈవో ఎవి. ధర్మారెడ్డి, జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహకిషోర్ తదితరులు పాల్గొన్నారు.



జమకాని నాలుగో విడత 'విద్యాదీవెన'

'బటన్' నొక్కుడే... డబ్బెక్కడ..?



ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి సమీపంలోని ఓ కళాశాలలో ఈ ఏడాది ఏప్రిల్‌లో ఇంజినీరింగ్ పూర్తిచేసిన విద్యార్థి బెంగుళూరులో ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ధ్రువపత్రాల కోసం జూన్‌లో కళాశాలకు దరఖాస్తు చేయగా అప్పటికి విద్యాదీవెన నగదు రెండు విడతలు మాత్రం జమ అయ్యింది. మిగతా రెండు విడతలు మీ తల్లి బ్యాంకు ఖాతాకే జమ అవుతుంది కనుక ముందస్తుగా ఆ బకాయిలు చెల్లించాలని కళాశాల నిర్వాహకులు సూచించారు. చేసేదేమి లేక ఆ విద్యార్థి తల్లిదండ్రులు బయట వ్యక్తుల వద్ద వడ్డీకి అప్పు తెచ్చి ఫీజు జమ చేశారు. చాలామంది విద్యార్థులది ఇదే పరిస్థితి. జగనన్న విద్యాదీవెన నగదు జమ కాకపోవడంతో కొలువులు సాధించిన వారు, పైకోర్సుల్లో చేరాల్సిన వారు ఇబ్బందులు పడుతున్నారు. నాలుగో విడతగా ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు సుమారు రూ 30కోటు పైనే ఉన్నట్లు సమాచారం. డిగ్రీ, బీటెక్ ఇతర కోర్సులు చదువుతున్న విద్యార్థులకు జగనన్న విద్యాదీవెన కింద రాష్ట్ర ప్రభుత్వం ఏటా నాలుగువిడతల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ అందజేస్తుంది. క్రమం తప్పకుండ ఆ మొత్తం ఇస్తున్నట్లు పాలకులు చెబుతున్నారు. అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. కొత్త విద్యాసంవత్సరం ఆరంభమై నాలుగు నెలలు గడిచినా గత ఏడాదికి సంబంధించిన చివరి విడత లబ్ధి ఇంతవరకూ విద్యార్థుల తల్లుల ఖాతాలకు జమకాలేదు. దీంతో ఏప్రిల్‌లోనే ఇంజినీరింగ్ చివరి సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రాంగణ ఎంపికల్లో కొలువులు సాధించిన వారు సదరు కంపెనీలో చేరేందుకు ధ్రువపత్రాలు అవసరం. సకాలంలో డబ్బులు చెల్లించి మార్కుల జాబితాలు తీసుకెళుతున్నారు. ఆపై కోర్సుల్లో చేరిన వారిదీ ఇదే పరిస్థితి. రెండో సెమిష్టర్ వారికి అవస్థలు తప్పడం లేదు. ఫీజు మొత్తం చెల్లిస్తేనే సెమిష్టర్ పరీక్షలు రాసేందుకు అనుమతిస్తామని జిల్లాలో పలు కళాశాలల యజమాన్యాలు వారిపై ఒత్తిడి తెస్తున్నారు. ఆర్థిక వెసులుబాటు ఉన్న వారు ఫీజు బకాయిలు చెల్లింస్తుండగా, పేద పిల్లలకు మాత్రం నిరీక్షణ తప్పడం లేదు.

గతంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పేరుతో ఇచ్చిన ట్యూషన్ ఫీజులను, వైసిపి అధికారంలోకి వచ్చాక జగనన్న విద్యాదీవెన పేరుతో అమలు చేస్తోంది. అందులో భాగంగా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నగదు జమ చేసి, తరువాత వారు కళాశాలలకు చెల్లించేలా పథకం అమలవుతోంది. గత విద్యాసంవత్సరానికి (2022 -23) సంబంధించి ఇప్పటి వరకు మూడు విడతల సాయం మాత్రం విడుదల చేశారు. అందులో తొలి రెండు విడతలు మార్చి 19, మే 4న జమచేయగా, మూడో విడత మాత్రం విద్యాసంవత్సరం ముగిసిన కొద్దిరోజులకు ఆగస్టు28 న జమ చేశారు. నాలుగో విడత మాత్రం ఇంక ఇవ్వలేదు. మరి కొంత సమయం పట్టే అవకాశాం ఉందని అధికార్లు భావిస్తున్నారు. దీంతో ఆయా కోర్సులు పూర్తి చేసిన పేద విద్యార్థులు ధ్రువపత్రాలు అందక ఇబ్బంది పడుతున్నారు. మరో వైపు నిధుల విడుదలలో చోటుచేసుకున్న తీవ్ర జాప్యం కారణంగా ఫీజు బకాయిలు పేరుకుపోతున్నాయి. కళాశాల నిర్వహణ కష్టంగా మారిందని యజమాన్యాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నాలుగో విడత విద్యా దీవెన నిధులు వారి ఖాతాల్లో జమ చేయాలని లబ్దిదారులు కోరుతున్నారు.

ఆధునిక సాఫ్ట్‌వేర్‌తో పారదర్శక సేవలు

టిటిడి ఐటి జనరల్ మేనేజర్ సందీప్ రెడ్డి

ప్రజాశక్తి -తిరుమల



విలేకరుల సమావేశంలో సందీప్‌రెడ్డి

టీటీడీ ఐటీ విభాగం ఎప్పటికప్పుడు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని సాఫ్ట్వేర్ అప్లికేషన్లను రూపొందించడం ద్వారా శ్రీవారి భక్తులకు దర్శనం, ఆర్జిత సేవలు, గదులు, లడ్డూ ప్రసాదం తదితర సేవలను వేగంగా, పారదర్శకంగా అందిస్తోందని ఐటి జనరల్ మేనేజర్ సందీప్ రెడ్డి తెలిపారు. తిరుమల రాంభగీచా-2లోని మీడియా సెంటర్ లో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో తొలిసారిగా వెహికల్ పాస్ మేనేజ్మెంట్ సిస్టం అప్లికేషన్ రూపొందించి తిరుపతి శివారు ప్రాంతాల్లో వాహనాలకు పాసులు మంజూరు చేశామని, దీని ద్వారా తిరుమలలో వాహనాల రద్దీ పెరిగినప్పుడు విజిలెన్స్ అధికారులు తిరుపతిలోనే పార్కింగ్ వసతి కల్పించారని తెలిపారు. బ్రహ్మోత్సవాల వాహన సేవలను సోషల్ మీడియా ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నామని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు వాహన సేవలను వీక్షించి తరిస్తున్నారని తెలియజేశారు. ఒకే సంస్థ, ఒకే వెబ్సైట్, ఒకే మొబైల్ యాప్ అన్న నినాదం మేరకు వెబ్సైట్ పేరును మార్చామని వెల్లడించారు. తద్వారా టీటీడీకి సొంతంగా ట్రేడ్ మార్క్ ఉంటుందని, నకిలీ వెబ్సైట్లను నియంత్రించే అవకాశం లభిస్తుందని అన్నారు. 2021వ సంవత్సరం నుంచి టీటీడీ వెబ్సైట్, యాప్ క్లౌడ్ కు మారాయని, అప్పటినుంచి వేగవంతంగా దర్శన టికెట్లు, ఆర్జిత సేవలు, గదుల బుకింగ్ జరుగుతోందని వివరించారు. వీటితోపాటు తిరుపతిలో సర్వదర్శనం టోకెన్లు, దివ్యదర్శనం టోకెన్లు జారీ చేస్తున్నామని, తిరుమలలో పారదర్శకంగా గదులు కేటాయించేందుకు ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీ అమలు చేస్తున్నామని తెలిపారు. ఆర్జితసేవల ఆన్లైన్ లక్కీ డిప్ తో పాటు తిరుమలలోని సిఆర్ఓ కార్యాలయంలో ఆఫ్ లైన్లో ఎలక్ట్రానిక్ డిప్ అమలు చేస్తున్నామని చెప్పారు. టీటీడీ విద్యాసంస్థల్లో స్టూడెంట్ మేనేజ్మెంట్ అప్లికేషన్ ద్వారా విద్యార్థులకు ప్రవేశాలు కల్పిస్తున్నామన్నారు. స్విమ్స్, బర్డ్ ఆసుపత్రుల్లో హాస్పిటల్ మేనేజ్మెంట్ అప్లికేషన్ ద్వారా మెరుగైన పాలన జరుగుతోందన్నారు. త్వరలో టీటీడీ పరిధిలోని 60 స్థానిక ఆలయాల్లో భక్తులు ఆర్జిత సేవలను ఆన్ లైన్ లో బుక్ చేసుకునే అవకాశం కల్పిస్తామన్నారు. శ్రీవారి సేవ ఆన్లైన్ అప్లికేషన్ ద్వారా సేవకులు నమోదు చేసుకుంటున్నారని చెప్పారు. టీటీడీ ఉద్యోగుల ఇళ్ల స్థలాలకు సంబంధించి డిప్ ను ఎలక్ట్రానిక్ పద్ధతిలో పారదర్శకంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్వో డా.టి.రవి, ఎపిఆర్వో పి.నీలిమ, ఐటి మేనేజర్లు నాదముని, నాగరాజరెడ్డి పాల్గొన్నారు.

సుందరయ్య కాలనీ సమస్యలు పరిష్కరించండి : సిపిఎం

ప్రజాశక్తి -గూడూరు

గూడూరు పట్టణం లోని ఆర్డీవో కార్యాలయం ముందు స్పందన కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పుట్టా శంకరయ్య మాట్లాడుతూ సుందరయ్య కాలనీలో వర్షపు నీరు నిలిచిపోవడంపై ఆర్డీవో కిరణ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఉత్తర, దక్షిణం వైపు రోడ్లు వేశారని, తూర్పు వైపు వర్షపునీరు పోతుందని, పడమర వైపు నిలిచిపోతుందని తెలిపారు. సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జోగి శివకుమార్, సురేష్, అడపాల ప్రసాద్, పి. గురవయ్య, బి. క్రిష్ణయ్య పాల్గొన్నారు.

టిడిపి బీసీ సెల్ సైకిల్ ర్యాలీ

ప్రజాశక్తి-సూళ్లూరుపేట

నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ సూళ్లూరుపేట పట్టణంలో టిడిపి బిసి సెల్ ఆధ్వర్యంలో నిరసన సైకిల్ ర్యాలీ చేశారు. పెద్ద సంఖ్యలో బిసి నేతలు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా బస్టాండ్ సెంటర్ లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి బిసిల ఐక్యత వర్థిల్లాలంటూ సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. పట్టణ పుర వీధుల్లో ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. టిడిపి బిసి సెల్ నేత చిట్టేటి పెరుమాళ్ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి పాల్గొన్నారు. ఆయనతో పాటుగా బీసీ సెల్ ప్రెసిడెంట్ సదాశివం, బి. సుబ్రహ్మణ్యం, మునిరాజా, మంజుల, పాల్గొన్నారు.

కనకదుర్గమ్మకు రాగి చెంబు విరాళం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా కనకాచలం పై వెలిసిన దుర్గమ్మకు దేవి నవరాత్రుల సందర్భంగా చుక్కల నిడిగల్లు గ్రామానికి చెందిన వెంకటలక్ష్మి రాగి చెంబు విరాళంగా అందజేశారు. సోమవారం కొండపైన ఆలయానికి వెళ్లి దుర్గమ్మ ఆలయ ప్రధాన అర్చకుడు తులసి చేతుల మీదుగా అమ్మవారికి ప్రతి రోజూ చేసే అభిషేకం కోసం రాగి చెంబును అందచేసినట్లు వెంకటలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో లీల, సునీత తదితరులు పాల్గొన్నారు.



పేదలకు అన్నదానం చేస్తూ...

'చిల్లీస్' ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ : ప్రపంచ వ్యాప్తంగా ప్రజానీకం ఎవ్వరూ ఆకలితో అలమటించకూడదు అనే ఉద్దేశంతో, ప్రతి ఏడాదీ అక్టోబర్ 16న ఆహార దినోత్సవం జరుపుకోడం ఆనవాయితీ. ఈ సందర్భంగా చిల్లీస్ యాజమాన్యం సోమవారం ఆహార దినోత్సవం సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా డిస్ట్రిక్ట్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఎన్ ముద్దులేటి, తిరుపతి కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ డి. యువ అన్వేష్ హాజరై వెయ్యి మంది పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిల్లీస్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాదీ ఆహార దినోత్సవం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో చిల్లీస్ అధినేత అంజి , చేజేర్ల మురళి,టీసీబీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ బండి శేఖర్, నవతా రమేష్, అంజి స్నేహితులు రాజా తదితరులు పాల్గొన్నారు.

అందమైన ఆకృతిలో ప్లాటినం లవ్ బ్యాండ్

ప్రజాశక్తి - తిరుపతి సిటీ



అందమైన ఆకతులు, ఆకర్షణీయమైన వెలుగులతో సరికొత్త ప్లాటినం లవ్‌బ్యాండ్ ఇప్పుడు అందరికీ అందుబాటులో ఉందని సంస్థ వీఆర్వో మహేష్ తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ వేడుక అనేది ఏ కుటుంబానికి అయినా మదురానుభూతులను మిగులుస్తుంది. ప్రస్తుతం వేడుకల సీజన్ ప్రారంభమయ్యింది. ' దీని దష్టిలో ఉంచుకొని ప్రముఖ ప్లాటినం తయారీ సంస్థ మూమెంట్ ఆఫ్ కమిట్‌మెంట్' ని కొత్త సీజన్‌లోని ప్లాటినమ్ లవ్ బ్యాండ్‌లతో సెలబ్రేట్ చేసుకునేలా, సరికొత్త ఆకర్షణీయమైన ప్లాటినంను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. నాణ్యతకు మారుపేరుగా ఆకర్షణీయమైన ఆకతులతో, అందరికీ అందుబాటు ధరల్లో, బంగారం కంటే 30 రెట్లు అధికమైన ప్లాటినంను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఇవి ఇప్పుడు అన్ని జ్యువెలరీ షాపుల్లో లభ్యమవుతాయని, దీన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

శ్రీకాళహస్తిలో మళ్లీ నేతి దీపాలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి



నిషేధిత నేతి దీపాలు సోమవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో దర్శనమిచ్చాయి. నేతి దీపాల కారణంగా కాలుష్యం ఏర్పడుతోందనీ, భక్తులను మోసం చేస్తున్నారని వాటి అమ్మకాన్ని దేవస్థానం నిషేధించింది. అయితే సోమవారం తూర్పు ద్వారం వద్ద ఉన్న వాయు మూల గణపతి ఆలయం వద్ద భక్తులు నేతి దీపాలను వెలిగించారు. దీనికి మూల కారణం ధర్మ కర్తల మండలిలోని ఒకరు అని అంటున్నారు. రాహు-కేతు దోషాలు, నవగ్రహ, కళ్యాణ దోషం లాంటివి పోగొట్టు కోవడానికి దేశ, విదేశాల నుంచి భక్తులు శ్రీకాళహస్తికి వస్తుంటారు. అయితే కొందరు వ్యాపారులు, వారికి సహకరించే కొందరు నాయకులు, మరి కొందరు అధికారులు మాత్రం దోషాలు పోగొట్టుకోవడం లేదు. పైగా పెంచు కుంటున్నారన్న విమర్శలు వస్తున్నాయి.

ఫిర్యాదులపై వెంటనే స్పందించండి : కమిషనర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

నగరంలోని ప్రజల నుండి వస్తున్న డ్రైనేజి ఫిర్యాదులపై వెంటనే స్పందించి శుభ్రం చేయించడం, మరమ్మత్తులు చేపట్టడం చేయించాలని అధికారులనుద్దేశించి తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ అన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ కమిషనర్, అర్జీలు స్వీకరించే స్పందన కార్యక్రమంలో కమిషనర్ హరిత ఐఏఎస్ అర్జీలను స్వీకరించగా, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ పాల్గొన్నారు. డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ తన 14వ డివిజన్లో చేపట్టాల్సిన అభివద్ధి పనులను త్వరగా చేపట్టాలని కోరుతూ కమిషనర్ హరితకు వినతిపత్రం సమర్పించారు. సోమవారం డయల్ యువర్ కమిషనర్ కు 17, స్పందనకు 15 ఫిర్యాదులు అందాయి. నగరంలోని ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద జీబ్రా లైన్స్, స్టాప్ లైన్స్ వేయించాలన్నారు. తిమ్మినాయుడు పాళెం వద్ద శ్మశానవాటికను శుభ్రం చేయించాలని, రేణిగుంట రోడ్డు శ్రీనివాసపురం వాస్తవ్యులు తమ ప్రాంతంలో నీటి సమస్యను, డ్రైనేజీ సమస్యను, వీధి దీపాల సమస్యను, రహదారి సమస్యను పరిష్కరించాలని కోరారు. చేపల మార్కెట్ వద్ద మ్యాన్ హోల్ దుర్గంధం వస్తోందని, చెన్నారెడ్డి కాలనీ సెట్విన్ ఆఫీస్ వద్ద రోడ్డుపై భవన నిర్మాణం కొరకు ఇసుకను వేశారని, అందువలన వాహనదారులకు ఇబ్బందిగా ఉందని, శివ జ్యోతి నగర్ వద్ద ట్రాఫిక్ సమస్యగా ఉందని, ఓరియన్ హెూటల్ వారు రోడ్డు మొత్తం ఆక్రమించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారులు కె.ఎల్.వర్మ, సేతుమాధవ్, సెక్రటరీ రాధిక, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణకు కృషి :మేయర్

తిరుపతిటౌన్ : సోమవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో నగర మేయర్ డాక్టర్ శిరీష పాల్గొన్నారు. నగర పరిధిలోని జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్ జీవకోన గురు కప స్కూల్, ఖాదీ కాలనీ మున్సిపల్ పార్క్ సమీపంలో పాల్గొని ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రజలందరి ఆరోగ్యానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెద్ద పేట వేసారని పేర్కొన్నారు. ఆరోగ్య సురక్ష కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాధా మురళి, ఆరోగ్య అధికారి డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, రెవిన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, సూపరింటెండెంట్ రవి, జూనియర్ అసిస్టెంట్ రాధాకష్ణ, డాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.



జగనన్న కిట్లు అందిస్తున్న మేయర్ డాక్టర్ శిరీష

గ్లోబల్ ఫ్రీ జోన్ ఆఫ్ ది ఇయర్‌గా శ్రీసిటీ

ప్రజాశక్తి-వరదయ్యపాలెం

ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో 'అత్యుత్తమ గ్లోబల్ ఫ్రీ జోన్ ఆఫ్ ది ఇయర్'గా శ్రీసిటీకి గుర్తింపు దక్కింది. ఎఫ్‌డిఐ ఇంటెలిజెన్స్ సంస్థ వారి 'గ్లోబల్ ఫ్రీ జోన్స్ ఆఫ్ ది ఇయర్ 2023' 10వ ఎడిషన్ లో శ్రీసిటీకి ఈ ప్రత్యేక గుర్తింపు లభించింది. ఎఫ్‌డిఐ ఇంటెలిజెన్స్ అనేది ప్రపంచంలోని పారిశ్రామిక జోన్లు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు సంబంధించి అత్యంత ప్రాచుర్యం కలిగిన ప్రచురణ సంస్థ. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులకు అనువైన కేంద్రాలు, వ్యాపార విస్తరణ, ఆర్థిక అభివద్ధికి మెండైన అవకాశాలు కలిగిన ప్రాంతాలను ఇది గుర్తిస్తుంది. ఈ ఏడాది 90 దేశాల్లోని 4921 వ్యాపార కేంద్రాలను పరిగణనలోనికి తీసుకుని, పలు విభాగాలలో ఉత్తమ జోన్ లను ఈ సంస్థ గుర్తించింది. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.

చక్కెర ఫ్యాక్టరీ ఏజెంట్ల దోపిడీని అరికట్టండి

తిరుపతి టౌన్ : తమిళనాడు రాష్ట్రం తిరువన్నామలై పరిసరాల్లోని బన్నారి, ఈ. ఐ. డి, ప్యారీ, రాజేశ్వరి తదితర సుగర్ ఫ్యాక్టరీల ఏజెంట్లు రైతుల్ని విపరీతంగా మోసం చేస్తున్నాయని రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి హేమలత ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలో గతంలో ఆరు ఫ్యాక్టరీలు ఉండేవని, ప్రస్తుతం ఒక్కటి మాత్రమే నడుస్తోందన్నారు. దీన్ని అదునుగా తీసుకుని తమిళనాడు, జిల్లాలోని కొంతమంది ఏజెంట్లుగా ఏర్పడి రైతుల వద్ద టన్నుకు 2వేల రూపాయలకు కొనుగోలు చేసి తమిళనాడుకు తరలిస్తున్నారన్నారు. టన్నుకు ఐదువేల రూపాయలు ఇవ్వాలని రైతుసంఘాలు మొరపెట్టుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితి లేదని వాపోయారు. జిల్లాలో మూతబడిన చక్కెర ఫ్యాక్టరీలను తెరిపించి చెరకు రైతులను ఆదుకోవాలని కోరారు.



మానవత్వంతో వ్యవహరించాలి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ఆటో డ్రైవర్లు మానవత్వంతో వ్యవహరించాలని శ్రీకాళహస్తి డిఎస్పి భీమారావు సూచించారు. సోమవారం టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆటో వర్కర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. భక్తులు, ప్రయాణికులు, యాత్రికుల పట్ల మర్యాదగా మెలగాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు, ఆపదలో ఉన్నవారు తారసపడితే వెంటనే పోలీస్ స్టేషన్‌కు గానీ, ఆస్పత్రి గాని సమాచారం అందించాలని సూచించారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారి సమాచారం పోలీసులకు చేరవేయాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని చెప్పారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, యూనిఫాం విధిగా ధరించాలని తెలిపారు. లైసెన్స్ లేని వారికిసకాలంలో లైసెన్సులు అందేలా పోలీస్ శాఖ చొరవ తీసుకుంటుందని హామీ ఇచ్చారు. సిఐ మల్లికార్జున, ఎస్ఐ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



పోటీల్లో విజేతలు

హాకి విజేత తిరుపతి సర్కిల్ జట్టు

ప్రజాశక్తి - తిరుపతి సిటి

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్స్ ఉద్యోగుల ఇంటర్ సర్కిల్ హాకీ, బాస్కెట్ బాల్, షటిల్ పోటీల్లో భాగంగా ఈనెల 14 నుంచి జరిగిన హాకీ పోటీల్లో తిరుపతి సర్కిల్ మొదటి స్థానంలో నిలిచింది. ఇక కడప సర్కిల్, నెల్లూరు సర్కిల్ జట్లు సంయుక్తంగా ద్వితీయ స్థానంలో నిలిచాయి. అదేవిధంగా షటిల్ విభాగంలో బాస్కెట్ బాల్ పోటీల్లో రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు (ఆర్ టి పి పి) జట్టు మొదటి స్థానంలోనూ, డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్ (డాక్టర్ ఎన్ టి టి పి ఎస్) జట్టు ద్వితీయ స్థానంలోనూ, ఏపీఎస్పీడీసీఎల్ నెల్లూరు సర్కిల్ జట్టు తతీయ స్థానంలోనూ నిలిచాయి. షటిల్ బ్యాడ్మింటన్ విభాగంలో ఏపీ జెన్కో కష్ణపట్నం జట్టు మొదటి స్థానంలోనూ, ఆర్టిపిపి ద్వితీయ స్థానంలోనూ, ఏపీఎస్పీడీసీఎల్ నెల్లూరు సర్కిల్ జట్టు తతీయ స్థానంలోనూ నిలిచాయి. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో విజేతలకు హెూల్ టైం ఉమెన్ డైరెక్టర్ పి.బి. శశికళ చేతుల మీదుగా ట్రోఫీలు, సర్టిఫికెట్లను బహుకరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణా దేవి, డి.ఎస్. వరకుమార్, డీ.వి. చలపతి, స్పోర్ట్స్ ఆఫీసర్ కుమార వడివేలు, ఎస్పీడీసీఎల్ తిరుపతి స్పోర్ట్స్ కౌన్సిల్ చైర్మన్ యం. కష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి వాసుదేవరెడ్డి, స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రతినిధులు వాసురెడ్డి, పురుషోత్తం, లీలారామ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు అమర్ బాబు, పద్మనాభ పిళ్ళై, శ్రీనివాసమూర్తి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

తిరుమలనగర్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా గోవిందరాజులు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామపంచాయతీ టిడిపి నూతన గ్రామ కమిటీని టిడిపి చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షులు, చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలో ప్రకటించారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఎస్.ఈ. గోవిందరాజులు, ఉపాధ్యక్షులుగా వి.రాధాకష్ణ, కె.దామోదరం, ప్రధాన కార్యదర్శిగా తలారి చెన్నరాయప్ప(చంద్ర), కార్యనిర్వాహక కార్యదర్శిగా సి.జనార్ధన్, రాజా, ఎం.ప్రభాకర్, కార్యదర్శులుగా వి. బాలకష్ణ, ప్రకాష్ రెడ్డి, తెలుగు యువత అధ్యక్షులుగా కె.జ్యోతికష్ణ, ఉపాధ్యక్షులుగా ఎం.మోహన్, ప్రధాన కార్యదర్శిగా ఏ.దేవేంద్ర, కార్యనిర్వాహక కార్యదర్శులుగా మధు, రమేష్ లను నియమించడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు



సోమవారం తిరుపతి రూరల్ లోని పురువర్తి నాని నివాసంలో గ్రామ కమిటీ నాయకులు కలిసి పులివర్తి నానిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీ క్లస్టర్ ఇంచార్జ్ కె. ఈశ్వరయ్య, మండల ప్రధాన కార్యదర్శి వి.గోపీనాథ్, రాష్ట్ర తెలుగు యువత నాయకులు పి.భాస్కర్ రెడ్డి, మండల యువత రాంజీ పాల్గొన్నారు.



గ్రామపంచాయతీ కార్మికుల నూతన కమిటీతో జిబిఎస్ మణ్యం

గ్రామ పంచాయతీ కార్మికుల నూతన కమిటీ ఏర్పాటు

తిరుపతి టౌన్ : తిరుపతి జిల్లా గ్రామపంచాయతీ కార్మికుల జిల్లా కమిటీ ఎం నాగభూషణం అధ్యక్షతన ఏర్పాటయ్యింది. ఈ సమావేశమునకు గౌరవ అధ్యక్షులుగా విచ్చేసిన సిఐటియు జిల్లా అధ్యక్షులు జి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ గ్రామీణ పంచాయతీ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని అన్నారు. వారికి సకాలంలో జీతాలు చెల్లించలేని పరిస్థితిలో కొందరు సర్పంచులు ఉన్నారని, మరికొందరకు ఈఎస్ఐ ,పిఎఫ్ వంటి సదుపాయాలు చెల్లించకుండా కేవలం జీతం మాత్రమే చెల్లించి చేతులు దులుపుకుంటున్నారని అన్నారు. జిల్లాలో ఉండే పంచాయతీ కార్మికులంతా ఏకమై కమిటీగా ఏర్పడి వారి సమస్యలపై పోరాటాలు కొనసాగించాలని కోరారు. అనంతరం కమిటీ ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా ఎం నాగభూషణం, ప్రధాన కార్యదర్శి వి .రాము, కోశాధికారిగా బి. కిరణ్ కుమార్ ఎన్నికయ్యారు. నగర అధ్యక్షులు పి మునిరాజా పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం


బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తున్న ఎంపిడీవో రజనీకాంత్

ప్రజాశక్తి - ఓజిలి: బాల్య వివాహాలపై అవగాహన సదస్సును మండల కేంద్రం లోని స్త్రీ శక్తి భవనంలో ఎంపిడీవో రజని కాంత్ , ఏపిఎం నిర్మల ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ సంద ర్భంగా వారు మాటా డుతూ బాల్య వివాహాలు నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. బాల్యవివాహాలు చేసినా ప్రోత్సహించినా చట్టరీత్యా నేరమని బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్, సిహెచ్ఓ రమాదేవి, ఈవోపీఆర్డీ మోహన్, సీసీ శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ రవి, సీసీలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి భారీ వలసలు

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: మండలంలోని కూరపర్తివారిపల్లి పంచాయతీ కి చెందిన పల్లంవారిపల్లి, సిద్ధలవారిపల్లి, గంపల మారిగుపల్లి, కూరపర్తివారిపల్లి కి చెందిన 30 కుటుంబం సభ్యులు పులివర్తి నాని ఆధ్వర్యంలో సోమవారం టిడిపి కండువా కప్పుకొని టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు ఉద్యోగ అవకాశాలు లేక ఐదేళ్లు, జలజీవన వర్గాలు అభివృద్ధికి నోచుకోక నానా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడినా గుర్తింపు లేక అవమానాలు ఎదుర్కొన్నామని అందుకే సమన్యాయం జరగాలంటే టిడిపి అధికారంలోకి రావాలని తెలిపారు.2024 ఎన్నికలలో పులివర్తి నానిని ఎమ్మెల్యే గెలిపించి అందరి అభివృద్ధికి తోడ్పాటుగా నిలుస్తామని తెలిపారు. పులివర్తి నాని మాట్లాడుతూ వైసీపీ నుంచి టిడిపిలోకి వచ్చిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ప్రాధాన్యత ఇచ్చి వారి అభివృద్ధికి వారి సమస్యల పరిష్కారానికి సైనికుడిలా పోరాడుతానని యువతకు ఉద్యోగ అవకాశాల కోసం మండలంలో పరిశ్రమలు స్థాపించి డిగ్రీ చదివిన ప్రతి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.

ముమ్మరంగా జివిఆర్ సర్వే


జివిఆర్ సర్వే నిర్వహణ తీరును పరిశీలిస్తున్న ఎంపిడీవో నరసింహారావు

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: వలంటీర్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు జీవీఆర్ సర్వేను ముమ్మ రంగా నిర్వ హిస్తున్నారని ఎంపీడీఓ నరసింహారావు తెలిపారు. సోమవారం ఆయన బుచ్చినాయు డు కండ్రిగలోని సచివా లయంలో చేపట్టిన జీవీఆర్ సర్వేను పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరూ పాఠశాలలో ఉన్నారా? లేదా అంచనా వేసే డ్రాప్ అవుట్లను గుర్తించి పాఠశాలలో చేర్పించడం జీవీఆర్ సర్వే ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. బడి మధ్యలో పాఠశాలకు వెళ్లకుంటే వారిని గుర్తిస్తామన్నారు. బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలని, ప్రతి ఒక్కరూ చదువుకోవాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రవీంద్రనాథ్, మునిసుబ్రమణ్యం పాల్గొన్నారు.

నేటినుంచి మహిళా విశ్వవిద్యాలయంలో స్పాట్ అడ్మిషన్లు

ప్రజాశక్తి - క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో స్పాట్ అడ్మిషన్స్ కోసం దరఖాస్తులను ఈ నెల18వ తేదీనుంచి ఆహ్వానిస్తోంది. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయానికి నాక్ ఏ గ్రేడ్, అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో సర్వ పతకం సాధించి ఖ్యాతి గడించిన విషయం అందరికి తెలిసిందే. విద్యార్థులకు, మహిళలకు సాంకేతికాభివృద్ధి కోసం అధునాతన పరికరాలు కలిగిన ప్రయోగశాలలు , సంకేత ఆవిష్కరణలు పొందడానికి క్రియాశీలక కేంద్రాలను కలిగి వుంది. విద్యార్థినులు ఆన్ క్యాంపస్ డ్రైవ్ ద్వారా ఉద్యోగ అవకాశాలు మెండుగా పొందుతున్నారు. విద్యార్థినుల భద్రత కోసం మహిళా రక్షణ కేంద్రం, మహిళలకు విద్యార్థినులకు హస్త కళాకృత్తుల శిక్షణ కోసం శిక్షణా కేంద్రం వుంది. ఇంటిగ్రేటెడ్ బయోటెక్నాలజీ, ఇంటిగ్రేటెడ్ ఫుడ్ టెక్నాలజీ , ఒకేషనల్, న్యూట్రిషన్ అండ్ హెల్త్ కేర్ సైన్సెస్ , ఫ్యాషన్ టెక్నాలజీ అండ్ అప్పారెల్ డిజైన్ , మాస్టర్స్ ఇన్ ఫైన్ ఆర్ట్స్ కోర్సులతో పాటు కొత్తగా ప్రవేశపెట్టిన బాచిలర్స్ ఆఫ్ సైన్స్ ఇన్ స్టాటిస్టిక్స్ బాచిలర్స్ కోర్స్ ఇన్ సోషల్ వర్క్ కోర్సులకు ఈ నెల 18వతేదీన స్పాట్ అడ్మిషన్స్ నిర్వహించనున్నారు. అర్హత కలిగిన విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అడ్మిషన్స్ డైరెక్టర్ ఆచార్య సువర్ణలతా దేవి తెలిపారు. వివరాల కోసం డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఎస్పిఎంవివి.ఎసి.ఇన్ వెబ్ సైట్ ని సందర్శించాలన్నారు.

గృహ విజ్ఞాన శాస్త్రంలో డి.మౌనికకు డాక్టరేట్

ప్రజాశక్తి - క్యాంపస్ : తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయంలోని గృహ



విజ్ఞాన శాస్త్ర పరిశోధక విద్యార్థి దక్షిణపు మౌనికకు విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. గృహ విజ్ఞాన శాస్త్ర సహాయ ఆచార్యులు డాక్టర్ జి శిరీష పర్యవేక్షణలో 'మిల్లెట్స్ యాంటీ న్యూట్రియంట్స్ అండ్ దెయిర్ థెరపుటిక్ ఎఫెక్ట్ ఆన్ మెటబాలిక్ సిండ్రోమ్' అనే అంశంపై పరిశోధన గ్రంథం సమర్పించినందుకు డి.మౌనికకు విశ్వవిద్యాలయ పరీక్షల విభాగం డాక్టరేట్ను ప్రదానం చేస్తూ నోటిఫికేషన్ విడుదల చేశారు. ప్రస్తుతం సమాజంలో ఓ ప్రధాన ఆరోగ్య సమస్యగా ఉన్న మెటబాలిక్ సిండ్రోమ్ నియంత్రణ కు చిరుధాన్యాలను వినియోగించడం, చిరుధాన్యాలను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల మెటబాలిక్ సిండ్రోమ్ వ్యాధులను అధిగమించవచ్చని పరిశోధనల్లో శాస్త్రీయంగా గుర్తించారు. ఈమె పలు జాతీయ, అంతర్జాతీయ పరిశోధనా జర్నల్స్ లలో అనేక పరిశోధనా పత్రాలను ప్రచురించినట్లు వెల్లడించారు. మౌనికకు డాక్టరేట్ రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

ఫల సరుకులు పంపిణీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : వైజెపి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు ఫల సరుకులు పంపిణీ చేశారు. సోమవారం గూడూరు పట్టణంలోని డిఎన్ఆర్ కమ్యూనిటీ హాలులో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు ఎస్ఎల్ఎన్ స్వామి మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో భాగంగా క్లబ్ పర్మినెంట్ ప్రాజెక్టు డాక్టర్ సిఆర్ రెడ్డి ఫల సరుకులు పంపిణీ ప్రతి నెలా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గోపినాథ్రెడ్డి , వరిది రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , మాజీ రీజియన్ చైర్మన్ ఆర్విరావు , మాజీ అధ్యక్షుడు మురళి రాజు, సభ్యులు పసుపులేటి ప్రసాద్ పాల్గొన్నారు.

జనమాల గురవయ్యకు పితృవియోగం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : సీపీఐ శ్రీకాళహస్తి ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్యకు పితృ వియోగం కలిగింది. జనమాల గురవయ్య తండ్రి జనమాల ధర్మయ్య (62) సోమవారం అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. ఈయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఉండేవారు. పలు ఆస్పత్రుల్లో చూపించినా ఫలితం లేక పోయింది. జనమాల ధర్మయ్య అంత్యక్రియలు మంగళవారం తొట్టంబేడు మండలం కొణతనేరిలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా జనమాల ధర్మయ్య ఆకస్మిక మృతి పట్ల సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథరెడ్డి, రామానానాయుడు, జిల్లా కార్యదర్శి మురళి, ఆ పార్టీ నేతలు చిన్నం పెంచలయ్య, చిన్నం కాళయ్య, రాధాకృష్ణ, తులసీరాం, మించల శివకుమార్, గోపి సంతాపం తెలిపారు.

మున్సిపాల్టీలో ఉప్పనీళ్లు..

ప్రజలకు తప్పని ఇక్కట్లు

ప్రజాశక్తి -చిల్లకూరు: పది రోజులుగా గూడూ రు మున్సిపాలిటీ చిల్లకూరు హరిజన వాడ మిక్సర్ కాలనీల ప్రజలకు మంచినీళ్లకు బదులు ఉప్పు నీళ్లు అందిస్తున్నారు. ఉప్పు నీళ్లతో స్నానం చేస్తే గ్రామస్తులు మురికి పోదంటున్నారు. సుమారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలతో 500 కుటుంబాలు వున్నాయి. ఈ చిల్లకూరును గూడూరు మున్సిపాలిటీలో కలిపిన తర్వాత ప్రతి నెలకు పది రోజులు పైనే నీళ్లు రావటం లేదు. గతంలో పంచాయతీ పాలన ఉన్నప్పుడు మోటారు చెడి పోయిన రెండు రోజులకే మంచినీళ్లు అందించేవారు. మొత్తానికి ఈ మున్సిపాలిటీ వల్ల ప్రజలు మంచినీళ్లు దొరక్క నానా కష్టాలు ఎదుర్కొంటున్నారు. అయితే ప్రజలు చిల్లకూరు గ్రామాన్ని మున్సిపాలిటీలో కలప మని ఎప్పుడు కోరలేదని తెలిపారు. మున్సిపాలిటీలో చిల్లకూరును విలీనం చేసుకున్నారు. 'మంచి నీళ్లు ఇవ్వలేని మున్సిపాల్టీ మాకెం దుకు?' అని విద్యార్థులు పెద్ద మనుషులు ప్రశ్నిస్తున్నారు. పంచాయతీ పాలనలో మంచినీళ్లు మోటారు చెడిపోయి మూడు రోజులు తరువాత నీళ అందించే చరిత్ర అదే మోటారు చెడిపోయి పది రోజులు అయినప్పటికీ ఇప్పటివరకు మున్సిపాలిటీ వారు ఎటువంటి చర్యలు తీసుకున్నట్లుగా ప్రజలకు తెలియటం లేదు. ఈ విషయమై గూడూరు మున్సిపాలిటీ డి ఈని వివరణ కోరగా మోటారు చెడిపోయింది వాస్తవమేనని రిపేరు చేయడానికి ఇంకా రెండు మూడు రోజులు సమయం పడు తుందని వివరించారు. మొత్తానికి చిల్లకూరు ను మున్సిపాలిటీలో కలపకుంటేనే గ్రామస్తు లు అభిప్రాయపడుతున్నారు.

రైతు గోడు పట్టదా?

- విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వైరు చోరీ
- పొలానికి అందని నీటి సరఫరా
- స్పందించని అధికారులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: తన పొలంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ అనుబంధ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను గుర్తు తెలియని వ్యక్తులు పగలగొట్టి రాగి తీగలను దోచుకెళ్లారు. ఆ ట్రాన్స్ ఫార్మరే పొలానికి నీళ్లు పారేందుకు ప్రధాన దిక్కు.. అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని ఏర్పేడు మండలం చింతలపాలెం గ్రామానికి చెందిన మురుగయ్య వేడుకుంటున్నా అధికా రుల్లో ఏ మాత్రం చలనం లేదు. తీరా పోలీసులు, విద్యుత్ శాఖాధికారులు ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ రైతుని తిప్పించు కుంటున్నారే తప్ప సమస్యను పరిష్కరించిన పాపాన పోలేదు. చింత ల పాలెం గ్రామానికి చెందిన మురుగయ్య ట్రాన్స్ ఫార్మర్ ను ఈనెల 13వ తేదీ రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పగలగొట్టి అందులో ఉన్న రూ.5 వేలు విలువ జేసే 15 కిలోల రాగి తీగలను దోచుకెళ్లారు. దీనిపై ఆ రైతు విద్యుత్ శాఖ అధికారులకు, మండల పోలీసు లకు ఫిర్యాదు చేశాడు. తనకు వెంటనే


చోరీకి గురైన విద్యుత్ ట్రాన్సుఫార్మర్

రైతును తిప్పించుకుంటుండటం విమర్శ లకు తావిస్తోంది. ఇప్పటికైనా ఉన్నతా ధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని బాధిత రైతు కోరుతున్నాడు.

రాష్ట్ర టెన్నిస్ పోటీలకు విక్రమ్ అకాడమి విద్యార్థులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: రాష్ట్ర స్థాయి టెన్నిస్ పోటీలకు పట్టణంలోని విక్రమ్ స్పోర్ట్స్ అకాడమీ టెన్నిస్ విద్యార్థులు ఎంపికయ్యారు. స్కూల్స్ గేమ్స్ లో భాగంగా తిరుపతిలో నిర్వహించిన అండర్-14, 17,19 బాల బాలికల విభాగాల్లో ఏకంగా 9 మంది ప్రతిభ చాటి రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యారు. అండర్-14(బాలుర) విభాగంలో జయ సాయి కుమార్, మానస, చరిష్మా, గురు రోహిత్, అండర్-17(బాలుర) విభాగంలో కరుణ కుమార్, అబూబాకర్ సిద్దిక్, షేక్ ఉమర్ అక్మల్, అండర్-19(బాలుర) విభాగంలో యోగానంద, లీలా మహేష్, బాలికల విభాగంలో దేవికలు ఉన్నారు. వీరంతా తిరుపతి జిల్లా జట్టు తరపున రాష్ట్ర స్థాయి టెన్నిస్ పోటీల్లో ఆడనున్నారు. విక్రమ్ స్పోర్ట్స్ అకాడమీ తరపు న అద్భుత ప్రదర్శ న చేసి రాష్ట్ర పోటీలకు ఎంపికైన క్రీడాకారులను ఆ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్ బళి అభినందించారు.


రాష్ట్ర టెన్నిస్ పోటీలకు ఎంపికైన విక్రమ్ అకాడమి విద్యార్థులు

జగనన్న ఆరోగ్య వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని కలివెట్టు గ్రామ సచివాలయంలో వైఎస్ఆర్ క్లినిక్ వద్ద సోమవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. సీహెచ్సి వైద్యాధికారి మాధవి లత, వైద్యాధికారి దివాకర్ ఆధ్వర్యంలో వైద్యులు ఉదయ్ కుమార్, మానస, చరిష్మాలు 447 మందికి వైద్య పరీక్షలు నిర్వ హించారు. షుగర్, బీపీ, రక్త పరీక్షలు చేశారు. బాలింతలు, గర్భిణులు, దీర్ఘకాలిక వ్యాధులు, తగిన బరువులేని పిల్లలు, క్షయ, కుష్టు, వ్యాధులు కలిగిన వారికి ప్రత్యేక వైద్య పరీక్షలు చేశారు. వృద్ధులకు కంటి వైద్యులు కిషోర్ వైద్య పరీక్షలు చేసారు, వారికి ఉచితంగా అద్దాలు పంపిణీ చేయనున్నారు. పెద్ద చికిత్సలు అవసరమైతే మెరుగైన డాక్టరు వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కింద రెఫరల్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీ ఓ సరసింహా రావు, జేసీ ఎస్ కన్వీనరు భాస్కర రెడ్డి, గ్రామ కార్యదర్శి నందిని, వైద్య సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.


వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

గ్రామీణ మహిళలదే కీలక పాత్ర..

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: భాకరాపేటలోని ప్రణీక్ష మహిళా రైతు ఉత్పత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో గ్రామీణ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా రైతులు మాట్లాడుతూ గ్రామీణ మహిళలు కుటుంబంలో డెబ్బై ఐదు శాతం పనులు మహిళలే చక్కబెట్టి కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. గ్రామాల్లో మహిళలు తన కుటుంబం కోసం వేకువజాము మొదలు రాత్రి కుటుంబం నిద్రపోయే వరకు పనులు చేస్తూ అహర్నిశలు తన కుటుంబం కోసం కృషి చేస్తున్నారన్నారు. ఎన్ని ఒడుదుడుకులు నైనా ధైర్యంగా ఎదుర్కొని నిలబడగలిగే ఆత్మస్థైర్యం మన గ్రామీణ మహిళలదే అన్నారు. మహిళ గడప దాటకూడదన్న సంస్కృతి నుంచి నేడు గ్రామీణ మహిళలు మగవారిపై ఆధారపడకుండా ధైర్యంగా అన్ని పనులు చక్కబెట్టుకొస్తున్నారన్నారు. గ్రామీణ మహిళలు సాధికారతే ధ్యేయంగా కృషి చేద్దామని పిలుపు నిచ్చారు. మహిళలకు వ్యవసాయ భూమి, ఇంటి స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ తహశీల్దారు లోకేశ్ వారికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రణీక్ష మహిళా రైతు ఉత్పత్తి దారుల సంఘం సిబ్బంది శ్రీదేవి, చంద్రమ్మ, సిద్ధమ్మ, రాజమ్మ, శ్యామల విన్స్ సంస్థ సిబ్బంది రహంతుల్లా, నీరజ,హేమలత, గ్రామీణ మహిళలు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న పోలీస్ ఔట్ పోస్టులో ఎనిమిది సీసీ కెమెరా లను శ్రీకాళహస్తి డిఎస్పి భీమారావు సోమవారం ప్రారంభించారు. ప్రజా భద్రత దృష్ట్యా దాతల సహకారంతో టూటౌన్ పోలీసులు సిసి కెమెరాలను ఏర్పాటు చేశారని డిఎస్పి తెలిపారు. ఈ సందర్భంగా దాతలను అభినందించి, సత్కరించారు. టూటౌన్ సీఐ మల్లికార్జున, ఎస్ఐ మహేష్ బాబు సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబుపై కక్షపూరిత కేసులు సరికాదు: టిడిపి

ప్రజాశక్తి -కోట : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై అక్రమంగా కక్షపూరితమైన కేసులు పెట్టడం సరికాదని టిడిపి నాయకులు అబ్దుల్ అజీజ్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కోట మండలానికి వచ్చారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటికే అక్రమంగా పెట్టిన కేసులపై విచారించి నిజానిజాలు తేల్చడానికి న్యాయ వాదులు, అధికారులు, కోర్టులు ఉన్నాయన్నారు. అక్రమంగా పెట్టే కేసులపై తమకు ఎలాంటి ఆందోళన లేదన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు షేక్. జలీల్ అహ్మద్, మండల అధ్యక్షుడు మద్దాలి. సర్వోత్తమ రెడ్డి,మస్తాన్ బాష,ఎంపిటిసి లు శంశు ద్దీన్,దారా. సురేష్,కోకర్ల మధు యాదవ్, కందల బాలకృష్ణ యాదవ్, నౌషద్ పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ప్రజలకు ఆరోగ్య భరోసా..

ప్రజాశక్తి- రేణిగుంట: జగనన్న సురక్ష రాష్ట్ర ప్రజలకు ఆరోగ్య భరోసా అని జీ పాల్యం సర్పంచ్ రెడ్డప్ప గారి బత్తెమ్మ అన్నారు. సోమవారం రేణిగుంట మండలంలోని జీ పాలెం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రెడ్డప్ప గారి బత్తెమ్మ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి వైద్యసేవలు అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్షను ప్రవేశపెట్టిందన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుగుణమ్మ, పంచాయతీ సెక్రెటరీ రాధిక, ఎంపీటీసీ భాస్కర్, వార్డు మెంబర్ జ్యోతి రామేశ్వరి, వైసీపీ నాయకులు శీను, ధనంజయులు, దాము, వైద్యాధికారి శ్రీలక్ష్మి, తేజస్విని, గైనకాలజిస్ట్ సంధ్య, చిన్నపిల్లల డాక్టర్ హేమావతి,ఆరోగ్య విస్తరణ అధికారి నాగరాజు పాల్గొన్నారు.

సిపిఎం నాయకునికి మాతృ వియోగం

ప్రజాశక్తి - పిచ్చా టూరు: పిచ్చాటూరు మండల సిపిఎం నాయకులు రామచంద్రారెడ్డి తల్లి జై సంపూర్ణమ్మ (92) సోమవారం అనారోగ్యం తో మృతి చెందారు. వారి మృతికి సిపిఎం తిరుపతి జిల్లా కమిటీ తరపున, సత్యవేడు నియోజకవర్గం తరపున సంతాపాన్ని తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలుపుతూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని నాయకులు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం వారి స్వగ్రామమైన కారూరులో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

ఎస్జీఎస్ ఆర్ట్స్ కళాశాలకు అటానమస్ హోదా

- పదేళ్లపాటు హోదా కల్పించిన యుజిసి

ప్రజాశక్తి - క్యాంపస్ : టీటీడీ ఆధ్వర్యంలోని శ్రీగోవిందరాజ స్వామి ఆర్ట్స్ కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ 10 సంవత్సరాల పాటు అటానమస్ (స్వయంప్రతిపత్తి) హోదా మంజూరు చేసింది. తద్వారా కళాశాల అభివృద్ధికి స్వతహాగా నిర్ణయాలు తీసుకునే అవకాశం కలుగుతుంది. విద్యావిధానం, పరీక్షల నిర్వహణ, పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనేలా సిలబస్ సిలబస్ లో మార్పులు చేసుకోవడం వీలవుతుంది. దీంతోపాటు సామాజిక సేవా దృక్పథంతో విద్యా బోధన, ఆధునిక సాంకేతికత ఆధారంగా కోర్సుల నిర్వహణ, మెమరీ బేస్డ్ విద్యావిధానం ఏర్పాటుకు వెసులుబాటు కలుగుతుంది. ప్రాంగణ ఎంపికలకు ప్రపంచ స్థాయి సంస్థలు ముందుకు వస్తాయి. 1969లో ఏర్పాటు అయిన ఈ కళాశాలలో నిపుణులైన అధ్యాపకులు విద్యాబోధన చేస్తున్నారు. మొత్తం 2,200 మంది విద్యార్థులు చదువుతుండగా, వీరిలో 1500 మందికి హాస్టల్ వసతి కల్పించారు. కళాశాలలో 19 విభాగాలు, 19 కోర్సులతో అధునాతన వసతులు అందుబాటులో ఉన్నాయి. ఈ కళాశాల ఇటీవల తొలి ప్రయత్నంలోనే నాక్ ఏ ప్లస్ గ్రేడ్ సాధించడం విశేషం.

చైర్మన్, ఈవో అభినందన

టీటీడీకి చెందిన శ్రీగోవిందరాజస్వామి ఆర్ట్స్ కళాశాలకు అటానమస్ హోదా లభించడానికి కృషి చేసిన టీటీడీ జెఈవో సదా భార్గవిని, విద్యాశాఖాధికారి డా. ఎం.భాస్కర్ రెడ్డిని, కళాశాల ప్రిన్సిపాల్ డా. వేణుగోపాల్ రెడ్డిని, కళాశాల అధ్యాపక బృందాన్ని టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

వైసిపి ఇంటింటి ప్రచారంపై శిక్షణ

ప్రజాశక్తి - బాలాయపల్లి: ఇంటింటి ప్రచారంపై శిక్షణకు బాలాయపల్లి మండల వైసిపి నాయకులు ఎంపీపీ, జడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు, ఎంపిటీసీలు, జేసీయస్ మండల ఇన్చార్జి, పీఏసిఎస్ అధ్యక్షులు, సర్పంచ్ లు, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ మండల, గ్రామ స్థాయి నాయకులు, సచివాలయం కన్వీనర్లు,గృహ సారథులు, సోషల్ మీడియా కమిటీ,సచివాలయం సోషల్ మీడియా సభ్యులు ఈ సమావేశానికి హాజరు కావాలని మండల వైసిపి అధ్యక్షుడు, జయంపు, సహకార సంఘం అధ్యక్షుడు వెందోటి కార్తీక్ రెడ్డి పేర్కొన్నారు.

నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి- ఏర్పేడు: ప్రగతి సంస్థలో ఏర్పేడు మండల కోఆర్డినేటరుగా పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన గుండ్లపల్లి రామమూర్తి కుమార్తె జి.అను విద్యాభివృద్ధి కోసం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆర్థిక సహాయం అందించారు.ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి ఆదేశాలమేరకు ఏర్పేడు మండల ఇంఛార్జి గున్నేరి కిషోర్ రెడ్డి చేతుల మీదుగా పేద విద్యార్థినికి అన్నమాచార్య కాలేజ్ లో ఇంజనీరింగ్ చదువుతున్న జి. అనుకి రూ. 50వేలు చెక్ రూపం లో అందించారు. ఈ కార్యక్రమం లో జెడ్పీటీసీ డాక్టర్ కావేరి తిరుమలయ్య, ఏర్పేడు మండల అధ్యక్షులు కూనాటి రమణయ్య యాదవ్, కో ఆప్షన్ మెంబర్ బత్తి శెట్టి ,ఏర్పేడు మహిళ మండలి అధ్యక్షురాలు మంచు సురేఖ సర్పంచ్ ల సంగం అధ్యక్షుడు నల్ల పాలెం శివయ్య ,మడిబాక సర్పంచు చెంగల రాజు మరియు దామోదర రెడ్డి, మునిరత్నం నాయుడు, శ్రీ మంతుల రామయ్య అచారి ,రామ్ బత్తియ్య పాల్గొన్నారు.

క్రైం న్యూస్

శెట్టిపల్లిలో చోరీ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: తిరుపతి అర్బన్ మండలం శెట్టిపల్లి లోని ఓ ఇంటిలో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తుల చొరబడి చోరీకి పాల్పడిన సంఘటన ఆదివారం రాత్రి వెలుగు చూసింది. అలిపిరి పోలీసుల కథనం మేరకు.. శెట్టిపల్లి గ్రామంలో పాపయ్య పేయింటర్ వర్క్ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. సమీప బంధువుల శుభకార్యాలు కావడంతో శనివారం ఇంటికి తాళాలు వేసి ఊరికి వెళ్లాడు. ఆదివారం రాత్రి ఇంటికి వచ్చి చూసే సరికి ఇంటి తాళాలు పగలగొట్టి ఉండటాన్ని గుర్తించాడు. లోనికి వెళ్లి చూడగా బీరువా తెరిచి ఉండటంతో చోరీ జరిగినట్లు భావించి పోలీసులకు సమాచారం అందించాడు. అలిపిరి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని చోరీ జరిగిన తీరును పరిశీలించి వేలిముద్రలు సేకరించారు. ఇంటి బీరువాలో ఉంచిన 30 గ్రాముల బంగారం, 50 వేల రూపాయల నగదు చోరీకి గురైనట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి - రేణిగుంట: తిరుపతి చెన్నై జాతీయ రహదారి గాజుల మండ్యం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో శివకుమార్ (27) మృతి చెందారు. గాజుల మండ్యం ఎస్ఐ ధర్మారెడ్డి కథనం మేరకు తిరుపతి హరిత కాలనీ చెందిన శివకుమార్ ఆటో నడుపుతూ ఏలుమలై ద్విచక్ర వాహనంలో తిరుత్తణి కి వెళ్లి దైవ దర్శనం చేసుకుని తిరుగు పయనమయ్యారు. ద్విచక్ర వాహనం గాజులమండ్యం వద్దకు వచ్చేసరికి స్పీడ్ బ్రేకర్ ను ఎక్కించగానే అదుపుతప్పి రోడ్డు మీద పడ్డారు. అదే సమయంలో తిరుపతి వైపు నుండి చెన్నై వైపు వెళ్లే లారీ రోడ్డు మీద పడ్డ శివ కుమార్పై దూసుకుపోయింది. ప్రమాదంలో శివ కుమార్ తల ఛిద్రమైంది. అక్కడికక్కడే మృతి చెందాడు. ద్విచక్ర వాహనం వెనుక కూర్చున్న ఏలుమలై గాయాలతో బయటపడ్డాడు. శివకుమార్ మృతి వార్త తెలుసుకున్న కుటుంబీకులు మృతదేహం వద్ద ఆర్తనాదాలతో కన్నీరు మున్నీరయ్యారు. మృతుడు శివకుమార్ కు ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబ పెద్ద చనిపోవడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది. గాజులమండ్యం ఎస్ఐ ధర్మారెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎంసెట్ మూడో విడత కౌన్సెలింగ్ నిర్వహించాలి

ప్రజాశక్తి -గూడూరు: రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిన ఎంసెట్ 3వ విడత కౌన్సెలింగ్ వెంటనే నిర్వహించి విద్యార్థుల ప్రాణాలు కాపాడాలని టీఎన్ఎస్ఎఫ్ గూడూరు శాఖ ఆర్డీఓ ఎం కిరణ్ కుమార్ కు సోమవారం వినతిపత్రం సమర్పించారు. టీఎన్ఎస్ఎఫ్ పట్టణాధ్యక్షులు లల్లూ యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఎంసెట్ కౌన్సెలింగ్ని 3 విడతలుగా జరిపాయని కానీ జగన్ సర్కార్ 3వ విడత కౌన్సెలింగ్ ని రద్దు చేయడం ఏంటో అర్థం కావటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పండు, వసీం ఖాజా, మహేష్ రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పెండింగ్ జీతాలు విడుదల చేయండి

ప్రజాశక్తి - పిచ్చాటూరు: స్వచ్ఛభారత కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే విడుదల చేసి కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని ఏఐటియుసి నాయకులు పిచ్చాటూరు ఎంపిడివో శ్రీనివాసులుకు సోమవారం కార్మికులతో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఏఐటియుసి జిల్లా కార్యదర్శి అన్నదాని మాట్లాడుతూ సత్య వేడు నియోజకవర్గం లోని స్వచ్ఛభారత కార్మికుల పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేసి కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని ఆయన డిమాండు చేశారు. సుప్రీంకోర్టు ఆదేశం మేరకు మార్కెట్ పనికి తగ్గ సమాన వేతనం కల్పించాలని చెబుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం బాధా కరమన్నారు. ఇప్పటికైనా పెండింగ్ బకాయిలు విడుదల చేసి వాళ్ల కుటుంబాలను ఆదు కోవాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిద్ధం శెట్టి చంద్రబాబు,ముని చంద్ర, శాంతి, సరళ, జ్యోతి, చిరంజీవి, ఆనందయ్య ,గోవిందయ్య పాల్గొన్నారు.

బాల్యా వివాహాలు నేరం:ఏపిఎం

ప్రజాశక్తి - బాలాయపల్లి: బాల్యా వివాహాలు చట్టరీత్యా నేరమని ఇన్ చార్జి ఏపీఎం శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. స్త్రీ లకు 18 సంవత్సరాలు నిండాలని, బాల్య వివాహాలు చేస్తున్నారని ఈ విషయం ఎవరి దృష్టికి వచ్చినా సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. బాల్య వివాహాల రహిత రాష్ట్రంగా చూడాలంటే ఉపాధి హామీ సిబ్బంది, పొదుపు మహిళలు, ఐసిడిఎస్ సిబ్బంది, అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీఓ మృత్యుంజయుడు, ఐసిడిఎస్, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

నరసింహులు మందడికి ఘన నివాళి


నరసింహులు మందడి భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు గంజి మాధవయ్య

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : రూరల్ మండలం రామసముద్రం గ్రామ పంచాయతీకి చెందిన నరసింహుల మందడి. పుత్తూరు పట్టణంలో చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. వారం రోజుల క్రితం అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇంటికి వచ్చాడు. సోమవారం ఉదయం తెల్లవారు జామున హఠాత్తుగా మరణించాడు. ఆయన మృతి విషయం పుత్తూరు రూరల్ టీడీపీ నాయకులు, మాజీ ఎంపీపీ గంజి మాధవయ్య తెలుసుకొని రామ సముద్రంకి వెళ్లి ఆయన భౌతిక కాయానికి ఘన నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. నరసింహులు మందడి అందరితో ఐకమత్యంగా మెలిగేవాడని ఆయన మృతి అందరికీ తీరని లోటని తెలిపారు. ఆయన వెంట టిడిపి రూరల్ పార్టీ అధ్యక్షులు రవికుమార్, ప్రధాన కార్యదర్శి బాలాజీ, మోహన్ రాజు, గజపతి, కిల్లారి నరేంద్ర, ఈశ్వర్, మహేష్ పాల్గొన్నారు.

వైసిపి పాలనలో అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి -దొరవారిసత్రం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పాలన సాగించి ప్రజల మన్ననలు పొందుతున్నారని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. సోమవారం దొరవారిసత్రం మండలంలోని నెలబల్లి గ్రామ సచివాలయ భవన నిర్మాణం ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రూ.75 లక్షల నిధులతో నిర్మించిన గ్రామ పరిపాలన భవనం రైతు భరోసా కేంద్రం , వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే సంజీవయ్య, ఎంపీపీ దువ్వూరు సుజాతమ్మ, చెంగాలమ్మ దేవస్థానం బోర్డు చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, మండల ఉపాధ్యక్షులు దువ్వూరు గోపాల్ రెడ్డి ఒక్కో భవనాన్ని ప్రారంభించి ఆయా శాఖ అధికారులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని గ్రామ సచివాలయ పరిపాలన వ్యవస్థను ప్రవేశపెట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డిదేనని అన్నారు. ప్రధానంగా ప్రజల ఆర్థిక ప్రగతి తో పాటు అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇచ్చారి, ప్రతి గ్రామ సచివాలయానికి ఒక కోటి రూపాయలు నిధులు మంజూరు చేయడం అభివృద్ధి కాదా? అని ప్రతిపక్షాలను ప్రశ్నించారు. ప్రజా సంక్షేమంలో అన్నదాతలను అన్ని విధాల ఆదుకుంటూ విద్యా విధానంలో కొత్త పుంతలు తొక్కుతూ పేదల వైద్యానికి భరోసా ఇస్తూ ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. సూళ్లూరుపేట, నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రుల నూతన భవనాలకు ఒక్కో దానికి 5 కోట్ల 50 లక్షలు నిధులు మంజూరు చేసి పనులు చేస్తున్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలో 87 శాతం వరకు అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. ప్రజల సౌలభ్యం కోసం సచివాలయ వ్యవస్థ ప్రజల వ్యయ ప్రయాసలకు, ఆర్థిక భారానికి గురికాకుండా గ్రామంలోనే అన్ని పనులు చేసుకునేందుకు అవసరమైన వైద్య సేవలు పొందేందుకు రైతుకు అవసరమైన రైతు భరోసా కేంద్రాల ద్వారా అన్ని సేవలు పొందేలా సౌకర్యాలు కల్పించామన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలోనే ఆదర్శప్రాయంగా సచివాలయ భవన నిర్మాణం ఉందని, అతి త్వరగా నిర్మించి ప్రారంభానికి సిద్ధం చేసిన మండల ఉపాధ్యక్షులు దువ్వూరు గోపాలరెడ్డిని ఎమ్మెల్యే సంజీవయ్య ప్రశంసించారు. చెంగాలమ్మ ఆలయ ఇన్చార్జి చైర్మన్ బాలచంద్రా రెడ్డి మాట్లాడుతూ ప్రజాభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి పరిపాలిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి, చైతన్య, తహశీల్దార్ గోపీనాథ్ రెడ్డి, ఇన్చార్జి ఎంపీడీవో రఘురామయ్య, సిడిపిఓ శారదదేవి స్థానిక సర్పంచ్ వాసిరెడ్డి రజని, వైసిపి నేతలు వేణుబాక మునస్వామినాయుడు, రమణారెడ్డి, వెంకటా చలంరెడ్డి, సురేష్ రెడ్డి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

దేశం చూపు జగన్ వైపు: ఎమ్మెల్యే


ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్రెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పేదలకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలను అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి యావత్ భారతావని చూస్తోందని స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కితాబిచ్చారు. సోమవారం పట్టణంలోని 14వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వంద శాతం, పట్టణ ప్రాంతాల్లో 70 శాతం మంది ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుందన్నారు. 15 కోట్ల రూపాయల అంచనాతో ఏర్పాటు చేసిన అండర్ గ్రౌండ్ విద్యుత్ పనులు పూర్తయ్యాయన్నారు. త్వరలో లాంఛనంగా ప్రారంభిస్తామన్నారు. స్వర్ణముఖి నదీ తీరంలో ప్రజలు సేద తీరడానికి పార్కు ఏర్పాటు చేయనున్నామన్నారు. అదే విధంగా శివం టు శివం పనులను ప్రారంభిస్తామని,మాస్టర్ ప్లాన్ పనులను ప్రారంభిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలక మండలి ఛైర్మన్ అంజూరు శ్రీనివాసులు, వైసీపీ పట్టాణాధ్యక్షులు పగడాల రాజు, వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ సిరాజ్ బాషా,మాజీ మున్సిపల్ ఛైర్మన్లు ముత్యాల పార్థసారథి,మ్యాగీ క్లారా, డిష్ ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.